నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | జూన్ 2, 2024 | www.navatelangana.com

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా, నకిరేకల్ నియోజకవర్గ యువజన నాయకులు కాటం గణేష్ ఆధ్వర్యంలో 50 మంది సభ్యులు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కాటం వెంకటేశం, బొంతల అంజిరెడ్డి, ఆవులయాదయ్య, అద్దెలలింగారెడ్డి, అద్దెలనర్సిరెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, దేశబోయిని మల్లమ్మ, రఘుమారెడ్డి, పోస్ట్ నర్సింహ, సత్తిరెడ్డి, నీలకంఠలింగస్వామి, నూతివెంకటేశం, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



మండల కేంద్రంలో జరిగిన గడియా గౌరారం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు చిట్టిమల్ల రమ ప్రశాంత్ కుమార్ గార్ల శుభాకార్యంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని వారి చిన్నారిని ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖరరెడ్డి విద్యాసాగర్ రావు, వింజమూరి రవి పులిరాజ్, వరికుప్పల వెంకట్రాములు, ఎదుళ్ళ గిరి, జక్కుల వెంకటయ్య, ఉజ్జిని అనిల్ రావు మొదలయినా వారు పాల్గొని ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో ఊజ్జిని అంజల్ రావు తదితరులు పాల్గొన్నారు.

చివరి రక్తపు బొట్టు వరకు మీతోనే నా ప్రయాణం



- నాకు ఏ ఆశ, ఆలోచన లేదు ప్రజాసేవకే నా జీవితం అంకితం
- పుట్టినరోజు సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న రెండు నిర్ణయాలు అమలు
- జన్మదినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

నేను రాజకీయాల్లోకి పేద ప్రజలకు న్యాయం చేయడం కోసం వచ్చా... నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు ప్రజలతోనే ప్రయాణం చేస్తా. ప్రజలే నా గమ్యం.. ప్రజలే నా బలం.. అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం వీరేశం పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలయ ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా రాక రెండు గంటలు ఆలస్యమైనా ఓపికతో ఉన్న మీ అందరికీ ఎంతో రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఎంతో నమ్మకం పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. నేను నిత్యం ప్రజా సేవకుడిగా ఉంటానన్నారు. నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరిని ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్సే గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నాది ఒకటే రోజు పుట్టినరోజు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నిత్యం కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారి విమర్శలకు ప్రతి విమర్శలు చేసి ప్రతిపక్షాల నోరు మూయించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విమర్శలను తిప్పి కట్టాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గంలో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని సూచించారు. గడిచిన ఐదేండ్లలో నకిరేకల్ నియోజకవర్గంలో కూల్చివేతలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు.తన పాలన కాలంలో విధ్వంస పునాధులపై అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో ప్రతిపక్షాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దగ్గరికి రండి న్యాయం వైపు ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మాకు శత్రువులు ఎవరూ లేరని పేర్కొన్నారు నియోజకవర్గంలో గంజాయి, డ్రగ్స్ దందాలు బంద్ చేయిస్తానన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా నేను కొన్ని నిర్ణయాలు తీసుకున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలు తమకు తీరని సమస్యలు ఉన్నా, నాకు ప్రత్యక్షంగా చెప్పుకోలేని పరిస్థితి ఉన్న కూడా వాటికోసం ప్రతి మండల కార్యాలయంలో కంప్లైంట్ బాక్సును ఏర్పాటు చేయిస్తానన్నారు. ప్రతినెల దానిని మీడియాసమక్షంలో ఓపెన్ చేసి పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ప్రమాదబీమా పథకాన్ని అమలు చేయాలన్న ఆలోచన ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.10 లక్షలు ప్రమాద బీమా వచ్చేలా త్వరలో పథకం ప్రారంభిస్తానన్నారు.ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు రెండు మిషన్లతో పని ప్రారంభించి త్వరలో చివరి చెరువు నుండి నింపుకుంట వస్తానన్నారు. నకిరేకల్ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటు చేసుకుందామని పేర్కొన్నారు. నాకు ఏ ఆశ, ఆలోచన లేదన్నారు. ప్రజల సేవకే నా జీవితం అంకితమని వారే నా సర్వస్వమన్నారు.

ప్రజా నాయకుని జన్మదిన వేడుకకు పోటెత్తిన జనం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 47వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో కనకదుర్గ దేవాలయంలోని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానుల మధ్య భారీ ర్యాలీతో కోలాటాలు ఆటపాటలతో అభిమానుల కేరింతల నడుమ కోలాహలంగా మెయిన్ మెయిన్ రోడ్డు వెంబడి ర్యాలీ సాగింది గజమాలతో సత్కారం పొందిన తర్వాత జన్మదిన వేడుక సభకు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మెన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, టీపీసీసీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ పూజర్ల శంభయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్ రావు, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి, తాటికల్ పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ప్రారంభించారు.నియోజకవర్గవ్యాప్తంగా సుమారు 150 పాకెట్స్ రక్తందానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, మున్నాఅశోక్, మణిదీప్,కొణతంశౌర్య, తరుణ్, పరమేష్, మధు, నరేష్, సాయి పాల్గొన్నారు.

అదేవిధంగా నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ అసోసియేషన్, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంకోజు నారాయణ, కాగితాల నరసింహచారి, దిగోజు వెంకటాచారి,ఆచారి , బ్రహ్మాచారి, విశ్వజ్ఞాచారి, రాజు, కృష్ణమాచారి, మదనాచారి, రవీంద్రాచారి, అశోకాచారి, బ్రహ్మాచారి, సదానందం, రామ్మూర్తి, ప్రభాకర్, సత్యనారాయణచారి, సైదాచారి, లోకనాథం, సతీష్, వెంకటాచారి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల జన్మదినోత్సవాలనుపురస్కరించుకొని చెరువుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు రేగట్టే నరసింహారెడ్డి, కుకుట్ల చంద్రయ్య,దొడ్డి నరసింహ, రేగట్టె లింగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిట్యాలటౌన్: చిట్యాల పట్టణ కేంద్రంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే వేముల వీరేశంను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం బాణాసంచాకాల్చి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఎమ్మెల్యే అభిమానులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు జడల చిన్నమల్ల యాదవ్ ,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ,రేమడాల లింగస్వామి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, గంటక్రిష్టారెడ్డి ఏనుగు అంజిరెడ్డి, ఎస్.కె ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



నెలలు తరబడి చేసిన ఉపాధి హామీ పనులకు వేతనాలు రాకపోవడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు జరిగిన ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ లేకుండా చేస్తున్నాడని తెలిపారు కార్మికులంతా ఐక్యంగా పోరాడి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో కూలీలకు వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోయాయని వ్యవసాయ కార్మికులు బ్రతకాలంటే ఉపాధి హామీ చట్టం కచ్చితంగా ఉండాల్సిన అవసరం ఉందని అది లేకుండా చేసే కుట్రను వ్యవసాయ కార్మికులంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎమ్మెల్యేల ఎంపీల జీతాలు విపరీతంగా పెరిగాయన్నారు. పెరుగుతున్న దరలకు అనుగుణంగా రోజు కూలి 600 పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుడు ప్రమాదంలో చనిపోతే కుక్కను బయట పరేసిన విధంగా పారేస్తున్నారని, వారి బ్రతుకులకు విలువ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన ఉపాధి కార్మికునికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలి, అలాగే కొలసలను ఎత్తివేసి క్యూబిక్ మీటర్ రేటు పెంచాలన్నారు. 18 సంవత్సరాలుగా ఉపాధి హమిలో సేవలు చేస్తున్న ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పెల్లిట్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు, మండల కార్యదర్శి సర్వయ్య, జిల్లా కమిటీ సభ్యులు అందుగుల హనుమంతు, సుకన్య, మండల నాయకులు జటంగి సైదులు, రాములు యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

10న ఉపాధిహామీ చట్ట రక్షణ రాష్ట్ర సదస్సు..

మిర్యాలగూడ: ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. శనివారం మిర్యాలగూడలోని సుందరయ్య భవన్లో జరిగిన ఉపాధి హామీ చట్టరక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. మతం పేరుతో కాలం వెళ్ళదీస్తున్న మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనం తెచ్చింది లేదన్నారు. దేశంలో ఉన్న 80 శాతం హిందువులను మోసం చేస్తూ జీఎస్టి పేరుతో నిత్యవసర సరుకులపై పాల ప్యాకెట్లపై, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి, అచ్చేదిన్ ఆయేగా అని చెప్పిన మాటలు ఏమాయ్యాయని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులకు 2 లక్షల కోట్లు అవసరం ఉండగా ఈ సంవత్సరం బడ్జెట్లో 63 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. దీని ఫలితంగా గత సంవత్సర ఈ సంవత్సరం పనిచేసిన కూలీలకు నేటికీ బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జూన్ 10న హైదరాబాదులోని సుందరయ్యవిజ్ఞానికి కేంద్రంలో ఉపాధి హామీ చట్ట రక్షణకై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సు కు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు సీతక్క గ్రామీణ అభివృద్ధి రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ అనితా రామచంద్రన్ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అందుగుల హనుమంతు, పెంటమల్ల సుకన్య, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య చారి, చౌగోని శేఖర్, కన్నెగంటి సీతారాములు, మారయ్య, అలివేలు, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచన విరమించుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పెద్దవూర



ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పెద్దవూర మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా గిరిజన ప్రాంతాల్లో 19 ఏండ్లుగా మైదాన ప్రాంతాల్లో ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ అనుబంధంగా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. కరోనా కాలంలో కూడా తమ ఆరోగ్యాలను ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వాలు మాత్రం ఆశాలకు వేతనాలు పెంచకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా వారిని ఇబ్బందులకు గురి చేసే ఎగ్జామ్ నిర్వహించడం దేనికని ప్రశ్నించారు. ఈ ఎగ్జామ్ వల్లఎలాంటి ప్రయోజనం లేదని విమర్శలు చేశారు. దీనివల్ల ఎలాంటి క్లారిటీ గాని ప్రభుత్వానికి లేదని వాళ్ళ జ్ఞాపకశక్తిని ప్రదర్శించడానికి పెట్టే ఎక్సమ్ ఎట్టి పరిస్థితుల్లో రాయబోరని అన్నారు. ఆశాలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అదేవిధంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని అన్నారు. జాబ్ చార్ట్ రూపొందించాలని పెండింగ్ బిల్లులు ఇవ్వాలని అరహత కలిగిన ఆశాలకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే ఆలోచన విరమించకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె బషీర్, ఆశ యూనియన్ నాయకులు ఎల్ వెంకటమ్మ, సత్తమ్మ, నాగలక్ష్మి ఉన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పెండింగ్‌లో ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు, శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారుగడ్డ పిహెచ్సి సెంటర్లో డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని ప్రతి నెల రెండో తేదీన పారితోషకం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ అవసరం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబానికి మట్టి ఖర్చుల కింద 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బంటు రామారావు ఆశ వర్కర్ పద్మ కవిత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్తపు చుక్కల తో చిత్రం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం పురస్కరించుకుని తన ప్రియ శిష్యుడు మండల పరిధిలోని ఏపీలింగోటం గ్రామానికి చెందిన కొరివి శివరాం తన రక్తపు చుక్కల తో చిత్రపటం చేయించి అభిమానం చాటుకున్నాడు.

ఉపాధి హామీ చట్టం 4వ విడత సామాజిక తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం 14వ విడత సామాజిక తనిఖీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఉపాధి హామీ చట్టం కింద మూడు కోట్లా 93 లక్షలా 35 వేలా ఐదు వందలా 27 రూపాయలు ఖర్చు చేసినట్లు ధృవీకరించారు. జిల్లా అడిషనల్ డీఆర్డీఏ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక తనిలో వచ్చిన ఆరోపణలపై చర్చించి విధి నిర్వహణలో సక్రమంగా పనిచేయని వారిపై హెచ్చరికలు జారీ చేశారు.తిరిగి మరలా పునరావృతం కాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవీఓ వేణుగోపాల్,అంబుడ్స్‌మెన్ మన్‌గౌరి, ఎంపీడీవో ఉమేష్, ఎంపీఓ సుధాకర్, ఎస్ఆర్పీ తిరుపతి,ఏపీఓ యాదయ్య, ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చండూరు



మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ పట్టణంలోని స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పున్న రామలింగ ఇల్లు కూలిపోవడంతో ఆయనకు రూ.10,000 ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, భీమనపల్లి శేఖర్ గౌడ్, అబ్బన బోయిన లింగయ్య, మంచుకొండ సంజయ్, భూతరాజు దశరథ, సాపిడి రాములు, నల్లగంటి మల్లేష్ ,గండూరి జనార్దన్, ఎం.డి సుజావుద్దీన్, బూతారాజు వేణు,కల్లెట్ల మారయ్య పన్నాల లింగయ్య, ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

పడమడితాళ్ళ గ్రామంలో....

మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని పడమడితాళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మునుగోడు నియోజకవర్గానికి హార్నిశలుగా కృషి చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల వెంకన్న ,గ్రామశాఖ అధ్యక్షులు జిల్ల శ్రీను,సోషల్ మీడియా కోర్డినేటర్ సోమ మల్లేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కార్తి లెనిన్, జక్కర్తి రవి,జిల్లా నర్సింహ, కాంగ్రెస్ యువ నాయకుడు జక్కర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలోరోగులకు పండ్లు పంపిణీ చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏ రెడ్డ రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సయ్యద్ గఫార్, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి (రాజు), శీలం జగన్మోహన్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, కోరే యాదయ్య, కలకొండ దుర్గయ్య, పంగ కొండయ్య, ఎస్.కె చాంద్ పాషా, పోగుల దివ్య గోవర్ధన్ రెడ్డి, బిరుదోజు యాదమ్మ, నాగరాజు, ఈద శేఖర్, యాదయ్య (చత్రపతి) పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతనకమిటీని శనివారం కంచర్ల బ్రహ్మాచారి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు అధికారులుగా చౌడోజు వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ వ్యవహరించారు.నూతన కమిటీ అధ్యక్షులుగా మోపూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా సంకోజు నారాయణ, నాగోజు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిగా సిద్ధోజు భిక్షమాచారి, కోశాధికారి తాటికొండ లక్ష్మయ్య, మహిళా కార్యదర్శి తోమిటి గోవిందమ్మ, సహాయ కార్యదర్శి మోరోజు ధనుంజయచారి, సంయుక్త కార్యదర్శి బహురోజు రాంబ్రహ్మాచారితో పాటు ధర్మకర్తలను ఎన్నుకున్నారు

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిలువేరు శేఖర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాలపట్టణకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సిలువేరు శేఖర్ శనివారం నల్లగొండలో ఎస్పీ చందనాదీప్తిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శేఖర్, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.ఈ విజ్ఞప్తికి ఎస్పీ సానుకూ లంగా స్పందించారని తెలిపారు.

కార్మికచట్టాలను రద్దు చేసే యోచనలో కేంద్రం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసే యో చనలో ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమ ర్శించారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేని గూడెం గ్రామంలో శు క్రవారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.మేడే సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న నగేష్ మాట్లాడుతూ రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా పన్నెండు గంటల పని విధానాన్ని అమల్లోకి తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలను నగేష్, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు .ఈ మేడే కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చొప్పరి మల్లేశం, రుద్రవరం మహేష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుండాల యాదయ్య, పాలమాకుల అర్జున్, లింగయ్య, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారీగా పాఠ్య పుస్తకాలు సీజ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని కృష్ణాకాలనీలోని ఓ ఇంట్లో స్థానికంగా ఓ ప్రయివేట్ పాఠశాలకు చెందిన పాఠ్య పుస్తకాలు, ఐఐటీ పుస్తకాలను ఎంఈవో బాలాజీనాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం సీజ్ చేశారు. పాఠశాల నిర్వాహకులు ఇటీవల కృష్ణాకాలనీ ప్రధాన రహదారిపై రెండు పడకల ఇంటిని పూర్తిగా అద్దెకు తీసుకొని అందులో పాఠ్యపుస్తకాలు భద్రపరిచారు. బాత్‌రూమ్‌లో సైతం పుస్తకాలు పూర్తిగా నింపేశారు. సామాజిక వేత్తలు రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండలు, కార్తీక్‌రాజ్ ఆధ్వర్యంలో యువకులు ఇంటిలో దాచి ఉంచిన పాఠ్య పుస్తకాలపై డీఈవో భిక్షపతికి ఫోన్‌లో సమాచారం అందించారు. దీంతో ఆయన ఎంఈవో బాలాజీనాయక్‌కు సమాచారం ఇచ్చి వెంటనే ఎంఈవో కార్యాలయ సిబ్బంది నిరంజన్ ఆధ్వర్యంలో తాళం వేసి సీజ్ చేశారు. ఈ మేరకు పరిశీలించి పూర్తి నివేదికను డీఈవోకు పంపి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంఈవో బాలాజీనాయక్ తెలిపారు.

శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలి..

ఇంటిలో సుమారు రూ.70లక్షల విలువైన పాఠ్య పుస్తకాలు ఉన్నాయని సంబంధిత శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త రుషికేశ్వర్‌రాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవోను ఉల్లంఘించి అక్రమంగా పాఠ్యపుస్తకాల విక్రయాలను అరికట్టాలన్నారు.

మా పాఠశాలకు సంబంధం లేదు: సుజిత (శ్రీచైతన్య పాఠశాల రీజినల్ ప్రిన్సిపాల్)

పాఠ్య పుస్తకాలు నిల్వ ఉంచిన ఇంటికి మా పాఠశాలకు ఎటువంటి సంబంధం లేదని శ్రీచైతన్య పాఠశాల రీజినల్ ప్రిన్సిపల్ సుజిత తెలిపారు. విద్యాస్థలి ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారికి చెందిందని తెలిపారు. పాఠశాల ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెన్ పహాడ్

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిన్నని యల్లయ్య(52) శుక్రవారం రాత్రి స్నానం చేయడానికి ఇంట్లో ఉన్న సంపు వద్దకు వెళ్లగా సంపు వద్ద ఉన్న మోటార్ వైరు తేలి ఉండడంతో గమనించకుండా ఆ వైరుపై మృతుడు కాలు వేసి విద్యుత్ షాక్ కు గురై వెనక ఉన్న సంపుపై పడిపోవడంతో తలకు బలంగా గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య కుమారుడు వివాహం జరిగిన కుమార్తె ఉన్నారు.

గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారుడు, చట్ట సభల్లో తెలంగాణవాదాన్ని వినిపించిన రాజకీయ నాయకుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. ఇటీవల మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లికార్జున్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి జారిపడి చికిత్స పొందుతూ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మండల నాయకుల ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పులుసు వెంకటనారాయణ, తాళ్లపల్లి యాదగిరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, గుండగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే

- టీపీఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ విద్యాసంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే అని



సూర్యాపేటలో..

తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉంటేనే పాఠశాలలైనా, కళాశాలలైనా ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలైన ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ,జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గి పోతుందన్నారు. విద్యార్థులు చేరనప్పుడు పాఠశాల అయిన కళాశాలైన మూతబడినట్లేనని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్తుల ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మంత్రులు ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో విద్యార్థులు చేరటానికి తమ వంతు కృషి చేయాలని పౌరస్పందన వేదిక విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను అధ్యాపకులను ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో నియమిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కమిటీల చైర్‌పర్సన్ కమిటీ సభ్యులందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నమోదు పెంచుటలో కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శాసనసభ్యులందరు తమ నియోజకవర్గంలోని చైర్పర్సన్ను సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తమ పరిధిలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చేరునట్లు ప్రోత్సహించాలన్నారు.ఈ ప్రజాప్రతినిధులే ప్రభుత్వ పాఠశాలల కళాశాలల పని విధానంపై కాస్త శ్రద్ధ వహిస్తే మంచి చదువును అందించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని తెలంగాణ పౌరస్పందిన వేదిక విజ్ఞప్తి చేస్తుందన్నారు. గత మూడేండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్‌ని నియమించకుండా ఉపాధ్యాయులే పాఠశాలను ఊడ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటును కూడా సక్రమంగా చేయలేకపోయారని పేర్కొన్నారు. పిల్లలున్న బడుల్లో టీచర్లు తగిన సంఖ్యలో లేకుండానే ప్రభుత్వము మూడు విద్యా సంవత్సరాలు నడిపిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ఊడ్చడానికి తాళాలు వేయడానికి తీయడానికి టాయిలెట్స్ శుభ్రం చేయడానికి సర్వీస్ పర్సన్స్ వెంటనే నియమించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేపీ మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, సభ్యులు బి పాపిరెడ్డి, సిహెచ్ రమేష్, డి శ్రీనివాస్ చారి, ఆర్ శీను, డి బాలాజీ, ఏ సీనయ్య, ఎన్ సైదా, వై లింగయ్య, కే రాఘవులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, క్రమంగా ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. వీటిని అరికట్టడంలో ప్రజా ప్రతినిధులు పట్టించుకోని వాటిని నిలబెట్టాలని, ఆ బాధ్యతను వారే తీసుకోవాలని ప్రజా ప్రతినిధిగా నేను ఆ బాధ్యత తీసుకున్నా అన్నారు. గ్రామాల సర్పంచులు మొదలు మున్సిపాలిటీ చైర్మన్లు కౌన్సిలర్లు, మండల ఎంపీపీలు, మండల, జిల్లా ప్రాదేశిక సభ్యులు ,ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ముఖ్యమంత్రులు దగ్గర నుండి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని ప్రజలకు సరైన



నేరేడుచర్లలో..

అవగాహన లేదన్నారు. ప్రభుత్వ బడులు సరిగా నడవపో నడవకపోవడానికి కారణాలు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు మీదనే వేస్తున్నారే తప్ప, పాలకులే దీని కారణమని ఎంతమందికి తెలుసు నన్నారు. ఒక ప్రైవేట్ విద్యాలయాన్ని మూసివేస్తే యాజమాన్యం తప్పుగాని, ఆ విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులది కాదన్నారు. ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ బడులను వదిలేస్తే నాలుగైదు సంవత్సరాలలో అత్యధిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక మీతో కలిసి ప్రభుత్వ బడులను బాగుకు కృషి చేస్తుందని ప్రభుత్వ బడులు బాగు కొరకు ప్రజల సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగా, జిల్లా అధ్యక్షురాలు డి. పద్మ హుజూర్నగర్ ప్రాంతీయ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ క్రాంతి కుమార్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, ఎల్ శ్రీనివాసరావు, వై సైదిరెడ్డి, ఎన్. నరసింహారావు, ఆర్ రాంబాబు, పి వెంకటేశ్వర్లు, కే నగేష్, ఎన్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన యోధుడు మైసయ్య

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధుడు మండవ మైసయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో ఈరోజు అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మండవ మైసయ్య పార్థివ దేహంపై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొనుగోడు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ నిర్మాణాన్ని విస్తరించడంలో ఉద్యమాన్ని కాపాడడంలో మైసయ్య పాత్ర మరువలేనిదని అన్నారు. అందే నరసయ్య సుందరి బసవయ్యలు చేపట్టిన ఎర్రజెండా బాటలో నడుస్తూ ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలో పార్టీ నాయకుల మీద శత్రువుల దాడులను నిర్బంధాలను ఎదుర్కొంటూ కేసులు పెట్టి కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసిన ఎర్రజెండాను విడవలేదని అన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం) సర్పంచి ఎంపీటీసీగా గెలిపించడంలో కీలకపాత్ర పోషించి గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించాడని అన్నారు. రాజకీయ విలువలకు తిలోదకాలిస్తూ పూటకో పార్టీ మారుతున్న నేటి పరిస్థితుల్లో మైసయ్య చిన్నతనం నుండి సీపీఐ(ఎం)లో కడవరకు కొనసాగడం హర్షనీయమని అన్నారు. మైసయ్య మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన మైసయ్య ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ గ్రామ శాఖా కార్యదర్శి నందిపాటి మట్టయ్య మండల నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, బొల్లెపల్లి శ్రీనివాస్, చామకూరి వెంకటప్పయ్య, మండవ వెంకటేశ్వర్లు, సైదులు, తిరుపయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



తుంగతుర్తి..

నవతెలంగాణ-తుంగతుర్తి

హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయములో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం హనుమాన్ చిత్రపటంతో వీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, శేష శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎనగందుల సంజీవ, ఓరుగంటి సత్యనారాయణ, ముత్యాల వెంకన్న, మల్లయ్య,ఎల్లబోయిన బిక్షం, ఎల్లబోయిన శ్రీను, పెదబోయిన అజయ్, నారాయణదాసు నాగరాజు, నారాయణదాసు నరసయ్య, వెంకటరామనరసయ్య పెండెం రామ్మూర్తి,తల్లాడ శీను,పులిపంపుల సైదులు, మల్లెపాక సాయిబాబా, రామ్‌రెడ్డి, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

108 లీటర్ల పాలతో ఆంజనేయస్వామికి అభిషేకాలు

కోదాడరూరల్: మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో 18 అడుగుల ఎత్తు గల ఆంజనేయస్వామి విగ్రహానికి హనుమాన్ జయంతి సందర్భంగా 108 లీటర్ల పాలతో అభిషేకం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ



కోదాడరూరల్..

సందర్భంగా వంగిపురపు పవన్ కుమార్ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం, పూలాభిషేకం, తులసి ఆకులు తమలపాకులతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక కృష్ణ గురుస్వామి, రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు, వెంకటరమణ రావు, ఉమామహేశ్వరరావు, రామారావు, శివ, రామ్మూర్తి, రాంబాబు, పాలకి సురేష్, బ్రహ్మయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నాటుసారా లేకుండా చేయాలి

- పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమిష్టిగా పని చేయాలి: ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో నాటుసారా తయారు చేసే వారిపై నిఘా ఉంచి జిల్లాలో నాటుసారా లేకుండా పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్‌లతో కలిసి నిర్వహించిన పోలీసు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటుసారా వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా, నష్టపోయాయని, చాలా కుటుంబాలు చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. జిల్లాలో నాటుసారాను పూర్తిగా నిర్మూలించడం కోసం అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సారాయి తయారు చేసే గ్రామాలు, తండాలు, వ్యక్తులను గుర్తించాలని, హాట్ స్పాట్స్‌ను గుర్తించాలని పేర్కొన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని పై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో సారాయి, బెల్లం, పట్టిక కేసుల్లో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేసి మళ్ళీ ఇలాంటి నేరం చేయకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సంయుక్తంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. గుడుంబా రహిత జిల్లా కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. జిల్లా సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఎక్సైజ్ ఇనస్పెక్టర్‌లు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సైదులు హెచ్చరించారు. శనివారం మండలంలోని విత్తనాలపై విత్తన డీలర్లతో రైతు వేదిక ఆత్మకూర్(ఎస్)లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఐ సైదులు పాల్గొని మాట్లాడుతూ రైతులకు విత్తనములు కోనుగోలు చేసిన వెంటనే బిల్ ఇవ్వాల్సిందిగా సూచించారు. ఎవరు ఐనా కల్తీ విత్తనములు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు వారీగా విత్తనములు అమ్మిన వివరాలు కొనుగోలు రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిందిగా సూచించారు. భారతి ఏజెన్సీ ఏపూర్‌లోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య విత్తన డీలర్స్ సుధాకర్ రెడ్డి, వినయ్, పూల్ సింగ్, విష్ణు వర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి డీలర్స్ పాల్గొన్నారు.

మూతబడిన ప్రభుత్వ బడులను తెరిపించాలి

- సామాజిక అధ్యయన వేదిక డిమాండ్



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

కొన్ని గ్రామాల ఆవాసాలలో బడి మూతపడిన చోట పిల్లలను చదివించుకోవడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని, జూన్ 3 నుండి జరగబోయే బడిబాట కార్యక్రమంలో మూత బడిన ప్రభుత్వ బడులను తెరిపించుటకు ఉపాధ్యాయులను వెంటనే కేటాయించాలని సూర్యాపేట సామాజిక అధ్యాయన వేదిక కన్వీనర్ న్యాయవాది లింగంపల్లి భద్రయ్య అన్నారు. శనివారం ఆత్మకూర్(ఎస్) మండలంలోలోని బడి మూతబడిన ఆవాసమైన మంగలి తండ గ్రామ పంచాయతీ అవాసం భోజ్య తండా ప్రజల వెళ్లి, వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వబడి గ్రామంలో ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం పరిచారన్నారు. వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు ఎనభై పాఠశాలలు మూసివేయబడి ఉన్నాయని ఆత్మకూర్ ఎస్ మండలంలోనే భోజగాని (మంగలి) తండా, జగిణితండా, అస్లా తండా, కిష్టసముద్రం అనే ఆవాసాలలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులని కల్పించి, సరిపోవు ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించాలి అన్నారు. అదే విధంగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను అన్నిటినీ యుద్ధ ప్రాతిపాదికన నియమించి పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో చామకూరి నర్సయ్య, నారబోయిన వెంకట్ యాదవ్, జి కోటయ్య, ఆవుల నాగరాజు, నాగేందర్ నాయక్, మాధవ రెడ్డి, యోగానంద, ఆనంద భాస్కర్, క్రాంతికుమార్, పాతులోతు వెంకన్న, రాజ శేకర్, నకిరేకంటి వెంకన్న, అంబేద్కర్, చిరంజీవి , దీకొండ వెంకటేశ్వర్లు ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

జాప్యం చేయకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవిఓ) స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ చౌదరి అన్నారు. శనివారం పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈ సతీష్ బాబుకు ఐవిఓ సభ్యులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ నుండి వాయల సింగారం వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో అటుగా ప్రయాణించే 26 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, కొంతమేరకు కంకరపై డస్ట్ పోసి వదిలేయడంతో వచ్చే దుమ్ముతో నరకయాతన పడుతున్నామని, అదేవిధంగా వర్షాలు పడితే గుంతలు ఏర్పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారి దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో కూడా ఇదే సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందించడం జరిగిందని వారికి తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ అడ్మినిస్ట్రేషన్, వైస్ ప్రెసిడెంట్ షేకు శ్రీనివాసరావు, పిఆర్వో షేకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకోసం పనిచేసే నాయకుడు పటేల్ రమేశ్‌రెడ్డి

- ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల కోసం పనిచేసే నాయకుడు పటేల్ రమేష్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్ వెలుగు వెంకన్నలు అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను రమేష్ రెడ్డి తండ్రి డాక్టర్ పటేల్ సోమి రెడ్డితో కలిసి వారు కట్ చేసి మాట్లాడారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల కోసం ప్రజల తరఫున పటేల్ రమేష్ రెడ్డి నిలబడ్డాడని గుర్తు చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తరఫున మరెన్నో పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు.



అంతకుముందు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆలేటి ఆటం వరల్డ్ లో అనాథలకు అన్నదానం నిర్వహించారు. కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడని తెలిపారు. స్పీడ్ ఇండియా పేరుతో విద్యార్థులకు ఆర్థిక సాయంతో విద్యారంగంలో రాణించేలా ప్రోత్సాహాన్ని అందించారని గుర్తు చేశారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నాగార్జున రెడ్డి తెలియజేశారు రెవెన్యూ అగ్రికల్చర్ పోలీస్ యంత్రాంగంతో ప్రభుత్వం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమును ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు విత్తన విక్రయదారుడు పూర్తి సమాచారాన్ని షాపులో అందుబాటులో ఉంచాలని ప్యాకింగ్ లేని విత్తనాలను నకిలీ విత్తనాలను నకిలీ పురుగుమందులను రసాయనిక మందుల నమ్మినట్లయితే వారిపై చర్యలు తప్ప ఉన్నారు నకిలీ విత్తనాలను ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు కొనుగోలు చేయవద్దని అటువంటి విత్తనాలు అమ్మినట్లయితే రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు సరి అయిన మేలు రకాలైన విత్తనాలు మాత్రమే అమ్మాలని తెలియజేశారు.

చౌటుప్పల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘనసన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శనివారం హైద్రాబాద్ నుండి నకిరేకల్‌కు వెళ్తున్న క్రమంలో చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, పిల్లలమర్రి శ్రీనివాస్, వెల్గ రాజశేఖర్‌రెడ్డి, చింతల సాయిలు, సిద్ధిపేట శేఖర్‌రెడ్డి, గోశిక రవి, పిల్లలమర్రి యాదగిరి పాల్గొన్నారు.



చెరువుతూము ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్ గల ఊరచెరువు తూము, కత్వ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చెరువు ఆయకట్టు రైతులు భువనగిరి నీటిపారుదల శాఖ కార్యనిర్వాహణ అధికారి కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చెరువుతూము అలుగును గ్రామానికి చెందిన వారు జేసీబీ సహాయంతో తవ్వి పక్కనుండి ఉన్న మిషన్‌భగీరథ పైప్‌లైన్ ధ్వంసం చేశారు. వెంటనే అదికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుక్కముత్యాలు, జక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల బాలరాజు, నర్సిరెడ్డి, జక్కిడినర్సిరెడ్డి, సామ రాంరెడ్డి, గడ్డల కృష్ణ, జింకల యాదయ్య, కసిరబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల కొనుగోళ్లపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో శనివారం రైతులకు, విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వానాకాలం సాగు సన్నద్ధతపై ఏఈఓ శాలిని అవగాహన కల్పించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్‌పై వివరాలను సరిచూసుకొని కోరారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లను బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా లూజ్‌విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదని, అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి చేరవేయాలని చెప్పారు. వరిపంట వేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, పెసరపంటలను సాగు చేసుకొని పంట వేసే ముందు వీటిని పొలంలో కలియదున్నుకోవాలని చెప్పారు. తద్వారా భూసారం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యమంలో రైతులు కోటగిరిపాండరి, యాకుబ్, సత్యనారాయణ, అన్నం సిద్దులు, మహేష్, రాజు, సురేష్, రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బొడ్రాయి ప్రథమవార్షికోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామంలో బొడ్రాయి ప్రథమవార్షికోత్సవాన్ని శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మామిడి పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య మాట్లాడుతూ పండుగలు ఐక్యతను, సామరస్యతను, ఉత్సాహాన్ని పెంపొందింప జేస్తాయన్నారు. అంతకుముందు గ్రామంలో గ్రామ దేవతలను ఆకర్షణీయంగా అలంకరించి తోరణాలు కట్టి మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గునుగుంట్లసత్తయ్య మాజీ సర్పంచులు ఉయ్యాల లక్ష్మినర్సు, మామిళ్ళ శేషాద్రి, డోగిపర్తి జానకి రాములు, కట్టా యాదయ్య, కూనూరురవికుమార్, గాదె శోభారాణి, ప్రముఖ కవి కుక్కడపురమేష్, మామిండ్ల కుమారస్వామి, జంపాల ఉమాపతి, భాషపాక యాదయ్య పాల్గొన్నారు.



ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం దిన్మదిన వేడుకలను శనివారం భువనగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ మరియు రోటరీ క్లబ్, జనరలిస్ట్ సంఘాలు సన్మానం చేశాయి. ఈ సందర్భంగా రహీం సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి, అమీన్‌మైమన్, హనీఫ్, కొండల్‌రెడ్డి, కాజమ్, షానూరుఅబిద్‌అలీ, జలీల్, ఇంతియాజ్, కిషన్, సురేష్, జాకీర్ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం హనుమాన్ జన్మదిన పురస్కరించుకొని, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా, హనుమాన్ మాలదరులు అంజనేయ స్వామికి ఆకు పూజ, చందనంతో అలంకరణ, హోమం, పూజలు చేసి జైహనుమాన్, శ్రీ ఆంజనేయం అనుకుంటూ బజా నాలతో స్వాములు పూజలు నిర్వహించారు. ఆలేరు పట్టణం బీసీకాలనీలో బీజాని భాస్కర్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందుహోమం, తమల పాకులతో అలంకరణ భక్తులు చేప ట్టారు. శివాలయంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో ఆలయ ప్రధానఅర్చకులు వేదాటి సత్యనారాయణ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఆలేరులో...

భువనగిరికలెక్టరేట్: భువనగిరి మండల పరిధిలోని వాడాయిగూడెం గ్రామంలో సురేంద్రపురిలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ చైర్మెన్ కొండ ప్రతిభ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా హనుమాన్ జయంతి సందర్భంగా పురస్కరించుకొని భగవాన్ హనుమాన్ సువర్చల కల్యాణమహోత్సవాన్ని భక్తజనుల సమక్షంలో కన్నులపండువగా వేదబ్రాహ్మణులచే నిర్వహించారు. తదనంతరం ఆలయం తరపున అన్నదాన కార్యక్రమాన్ని కుందా ప్రతిభ కుటుంబసభ్యులు ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అదేవిధంగా యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామంలో ఓలేశ్వరం స్వయంభూ శ్రీలక్ష్మి నరసింహ స్వామివారి ఆలయంలో నెలకొన్న పద్దెనిమిది(18) అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామివారికి సహస్ర ఆకుపూజలు, కలశాభిషేకాలు, పుష్పార్చన, విశేష పూజలని ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్ పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ సిరికొండ శ్రీనివాస్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైలం, ఎదునూరి నరేష్, కమిటీ సభ్యులు బొల్లెపల్లి మాణిక్యం, గంగదారి మల్లేశం, గోద మల్లయ్య, ఏసి కృష్ణ, నీలం భిక్షపతి, మిరియాల కిష్టయ్య, రాచమల్ల విజయ్‌కుమార్, భోగ సాయి, బాత్క అశోక్ పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భముగా శ్రీఅభయఆంజనేయస్వామికి 108 కళశాలతో పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నాగవళ్ళీదలార్చన, (ఆకుపూజ), సింధూరార్చన, విశేష పుష్పార్చన, స్వామినామ సంకీర్తనలతో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేకలబండ వద్ద గల ఉన్న భారీ విరాట్ ఆంజనేయస్వామి విగ్రహ దాత గుత్తా జితేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేకపూజలు నిర్వహించి ఆలయానికి రేకుల మంటపాన్ని నిర్మిస్తామని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, శ్రీనివాస్ దంపతులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేటలోని అభయాంజనేయస్వామి ఆలయంలో, బోగారంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఓమాలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు జేల్ల మార్కండేయ, చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ లవణం ఉపేందర్, కోడి పాండునాథ్, కొంపల్లి విజయానందం, జేవీఎస్ఎస్ మణి, కాచం రమేష్, ఆముద సాయికుమార్, దూసర్ల నరేందర్‌రావు, కొత్త మాసు మధుసూదన్, మహేశ్వరం పాండు, తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిలో...

రాజపేట: శ్రీ రామకృష్ణ సాయి మందిరం రాజాపేట లో శనివారం విశేషమైన రోజు "శ్రీ హనుమాన్ జన్మదినం" సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ పూజారి మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ పూజలు నిర్వహించారు. రెండు దశాబ్దాలుగా ఎన్నడూ లేనివిధంగా ఉత్సవాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెజ్జగం రాజేశ్వర్, జెడ్పిటిసి చామకూర గోపాల్, ఊట్కూరు అశోక్ గౌడ్, నమిల మహేందర్ గౌడ్, నమిల కే దారి, రేగు సిద్ధులు, ఆడెపు శ్రీశైలం, బల్ల దామోదర్, వరలక్ష్మి గౌట పద్మ, బెజిగం శ్రీనివాసులు, సరిత, సౌమ్య, సాయి సంతోష్, ఇమ్మడి శ్రీనివాసులు, శ్రీదేవి, ఇమ్మడి శ్రీనివాసులు, రమ, మార్త జగదీశ్వర్, జయ శ్రీ, బుడమ సత్యనారాయణ పద్మ, నంగునూరు జగదాంబ, సత్యనారాయణ, రాజు, రితిక, సోమయ్య, బిజుగం శ్రీనివాసులు రాజేశ్వరి, రంగ నరసింహులు, లక్ష్మి ఎలగందుల జగదాంబ, సున్నం బట్టి రాజు, సట్టు తిరుమలేశ, పుల్లూరి శ్రీనివాసులు, రేగు సిద్ధులు, తిప్పారం కనకయ్య, భాగ్య, ఉప్పల శ్రీనివాసులు అన్నపూర్ణ, కనకతార, పెద్ది సంతోష్, నంగునూరు రాజేశ్వర్, రాజమణి, బిర్రు శ్రీనివాసులు భాగ్య, ఎక్కల దేవి సోమరాజు, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, డాక్టర్ సంతోష్, పుల్లంగారి సిద్ధయ్య, బెడిదే, బెడిద వీరేశం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, దాచేపల్లి శ్రీనివాసులు, బేడిద కృష్ణ, గంగిశెట్టి రాజు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు పెద్దలు హనుమాన్ భక్తులు ప్రధాన వీధుల గుండా జండాలు ధరించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడారు.

బట్టుపల్లి శ్రీను ఆశయ సాధనతో ప్రజాఉద్యమాలు ఉధృతం

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

అమరజీవి, సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ మాజీ కార్యదర్శి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయసాధనతో ప్రజాఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణకేంద్రంలోని సింగన్నగూడెం చౌరస్తాలోని బట్టుపల్లి శ్రీనువాస్ స్థూపం వర్ధంతి సభను గంధమల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టుపల్లి శ్రీనివాస్ ప్రజాజీవితంలో నిరంతరం ప్రజాసమస్యలపై ప్రజా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. స్థానికంగా ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ఆమరణ నిరాహార దీక్షతో పాటు, ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను నిర్వహించిన నాయకుడన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భటంగా నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పటికీ నిర్మాణం పూర్తికాక అరకొరవసతులతో ఉన్నాయన్నారు. ఎంపిక చేసిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, డ్రయినేజీ సౌకర్యం కల్పించి ప్రజలకు ఇండ్లను అప్పగించాల్సిన బాధ్యత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి రానున్న రోజులలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గతంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బట్టుపల్లి శ్రీనివాస్ చేసిన పోరాటం ఫలితంగా అనేకమందికి ఇళ్లు, స్థలాలు ఇచ్చిన పట్టా కాగితాలు ఇవ్వకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పార్టీ నిర్మాణంలో ప్రజాసంఘాలను ఏర్పాటు చేయడంలో శ్రీనివాస్ పాత్ర గొప్పదని కొనియాడారు. ఈ నేపథ్యంలో ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరిపాండు, పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాలనర్సింహ, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గద్దె నర్సింహ, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, దండు గిరి, ఓవల్దాస్ అంజయ్య, కల్లూరి నాగమణి అనాజిపురం మాజీ సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేష్, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, సంగు వనిత, కోలుపుల కృష్ణ, దండు పద్మారావు, దండు యాదగిరి, బ్రహ్మం, బండిరవి కొలుపుల వివేక్, చింతల శివ, బాలమణి, రాహుల్, లావణ్య, మంజుల, బూస కృష్ణ, చింతల సత్యనారాయణ, పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే వేముల పుట్టినరోజు వేడుకలు

- **ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన నాయకులు**

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుట్టినరోజు వేడుకలను శనివారం మండల కేంద్రంతోపాటు జనంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేయగా, జనంపల్లి, వెల్లంకి గ్రామాలలో కూడలి ప్రాంతంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి కార్యకర్తలు నాయకులు నకరేకల్‌కు బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న జగన్మోహన్, పున్న రమేష్, జినుకుల ప్రభాకర్, ఎంపీటీసీ మాడూరి జ్యోతి రామచందర్ రావు, మహమ్మద్ రెహాన్, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మోటే రమేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, సాల్వేరు లింగం, బత్తుల నవీన్‌కుమార్, కొమ్ము శేఖర్, మోటే మారయ్య, గొలుసుల ప్రసాద్, ఎండి నాసర్, బొడ్డు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రిశుని మే ఆదాయం రూ.18.60 కోట్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మే నెల ఆదాయం 18 కోట్లా60 లక్షలా 3980 వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. గతేడాది ఏప్రిల్ నెలలో 15 కోట్లా 64 లక్షలా 59వేలా 49 రూపాయలు వచ్చిందన్నారు. గతేడాది పోలిస్తే ఈ ఏడాది సుమారు మూడు కోట్ల రూపాయల ఆదాయం ఏక్కువ వచ్చిందన్నారు. కొండ పైన భక్తుల సౌకర్యం కోసం సాయంత్రం వేళలో అర్జితసేవలు తిలకించేందుకు ఎల్ఈడి డిజిటల్ స్క్రీన్లు దాతల సహాయంతో ఏర్పాటు చేశామన్నారు. కొండపైన వీఐపీపార్కింగ్ వద్ద స్త్రీల కోసం ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. మే నెలలోనే స్వామివారికి 64630 మంది భక్తులు తలనీలాలు సమర్పించారన్నారు. దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ నెలలో సుమారు 65 బస్సుల ద్వారా 11,42,50079 భక్తులను కొండకిందికి ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించామన్నారు.

ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని లక్కారంలోని క్యాంపు ఆఫీసులో శనివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానంచేశారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. నరాల బలహీనత, అంగవైకల్యం గల 36 మందికి నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. పలు దేవాలయాల్లో పూజలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన రాజగోపాల్‌రెడ్డి మనకు ఎమ్మెల్యేగా ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పబ్బురాజుగౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్‌అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్లమంజుల, బొడిగె అరుణబాలకృష్ణ, బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మీ, సందగల్ల విజయ, ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు ఎమ్‌డి.హన్నూబాయి, బత్తుల విప్లవ్‌కుమార్, బొంగు జంగయ్యగౌడ్, మొగుదాలరమేశ్‌గౌడ్, పాశం సంజయ్‌బాబు, సుర్విశ్రీను, పాకచిరంజీవి, తొర్పునూరి రవిగౌడ్ పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో...


ఆలేరులో...

ఆలేరుటౌన్: కోమటిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలకేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. పోరాళ్ల సతీష్ జన్మదిన వేడుకలు ఆలేరు ఓబీసీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరాల్ల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రెసిడెంట్ చొప్పదండి పూర్ణచందర్, చిట్టి ఆలేరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, సీనియర్ నాయకులు. ఎం సంతోష్ కుమార్, వెంకటేష్, ఆలేటి అనిల్, బంద్రు జాంగిర్, అందే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి ఘనసన్మానం

స్వరాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని, హైదరాబాదులో నివాసం వద్ద ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్రావు , పాశం సత్యనారాయణ, చిత్తలూరి సోమన్న, గూడెపు పాండు, లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు కప్పల రాజేష్ గౌడ్, షకీల్ పాషా, టౌన్ అధ్యక్షులు పూల పెళ్లి సోమిరెడ్డి , పాక సింహాద్రి , మారిశెట్టి మల్లేష్ , పరుశు రాములు, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **ఉదయం 9 గంటలకు ఆవిష్కరణ చేయనున్న కలెక్టర్**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల జూన్ 2 వ తేదీన అనగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 9.00 గంటలకు కలెక్టరు కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు, మెజిస్ట్రేట్ హనుమంత్ కే జెండగే జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రసంగిస్తారు. తొలుత ఉదయం 8.30 గంటలకు కలెక్టర్ భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. కలెక్టర్ కార్యాలయంలో దినోత్సవ వేడుకలకు కలెక్టర్ కార్యాలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ నాయకులు సిద్ధం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మండలంలోని స్థానిక సంస్థల్లో పోటీచేసేందుకు కార్యకర్తలు ఇప్పటి నుండే సిద్ధం కావాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, వర్కాల వెంకటేశంగౌడ్, పాశంరఘుపతి, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, సుంకరి జంగయ్యగౌడ్, తడక కోటేశ్వర్, గోవిందాచారి, యాట వెంకటేశం పాల్గొన్నారు.



శకటం ప్రారంభోత్సవంలో పాల్గొన్న చామల కిరణ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాదులో ఆదివారం ప్రదర్శించనున్న శకటాన్ని గాంధీ భవన్‌లో రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షీ ఎంఎల్‌సి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ జెండా ఊపి ప్రారంభించగా, కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ వ్యాపార వేత్తకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గుండు శ్రీశైలంను హనుమాన్ జయంతి సందర్భంగా, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా ఉమామహేశ్వర దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు గుండు మహేందర్, గుండు మధుసూదన్, కూల్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం లో ఈనెల 9వ, తేదీ ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నేస్తం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన కల్యాణకరపత్రాన్ని శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించారు. ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభమవుతున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, మహంతు గౌరవ దాస్ వైష్ణవ్‌లు కళ్యాణ్ ఉత్సవ తంతు జరుపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేస్తంసభ్యులు, స్థానిక పెద్దలు, యువకులు, హనుమాన్ మాలాధారణ భక్తులు, స్వచ్ఛంద సంస్థల వారు ,వ్యాపారులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. కల్యాణతంతు అనంతరం అన్న ప్రసాదవితరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

భువనగిరి సబ్‌జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

- **జూన్ 8న జాతీయ లోక్ అదాలత్**

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు భువనగిరిలోని సబ్‌జైలును శనివారం సందర్శించారు. జైలులోని స్థితిగతులు, ఖైదీలకు అందిస్తున్న వసతులు, న్యాయసహాయం అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్ పాల్గొన్నారు.

జూన్ 8వతేదీన జాతీయ లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లాన్యాయమూర్తి ఎ.జయరాజు యాదాద్రిభువనగిరి డీసీపీ ఎం.రాజేశ్‌చంద్ర, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీలతో రాజీ పడదగు క్రిమినల్ కేసులు, భూసేకరణ కేసుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు జూన్ 8వతేదీ రోజున జరిగే జాతీయ లోక్‌అదాలత్ లలో అత్యధిక కేసుల పరిష్కారానికై కృషి చేయాలని తెలిపారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగు అన్ని క్రిమినల్, సివిల్, ట్రాఫిక్ చలాన, ఎక్సైజ్‌కేసులు, బ్యాంకు లావాదేవీలు, టెలిఫోన్ బకాయిలు, చెక్‌బౌన్స్ కేసులు, అన్ని సివిల్ తగాదాలు పరిష్కరించనున్నట్లు, జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగాణములలో జూన్ 8వ తేది ఉదయం 10 గం.ల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జూన్ 02. 2024 | www.navatelangana.com

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని నిరసన

నవతెలంగాణ-బీబీనగర్

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతను చూపిస్తూ నిరసన తెలిపి మాట్లాడారు. 25 రోజుల నుండి రోడ్డుపై గుంత ఏర్పడిందన్నారు.భారీ వాహనాల రాకపోకలు జరగడం వలన గుంత ఏర్పడిందని సంబంధిత ప్రభుత్వ అధికారులు చూస్తూ చూడనట్టు ఉండడం సరికాదన్నారు.వెంటనే రోడ్డుపై పడిన ప్రమాదకర గుంతను మరమ్మతులు చేసి రాకపోకలు సవ్యంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రభుత్వ కార్యాలయం వద్ద నిరసన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు ఎల్లారెడ్డి, నోముల బసవరెడ్డి, చిలకయ్య, రాజిరెడ్డి, వల్లపు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరులకు నివాళులర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు 'తెలంగాణ దశాబ్ది ఉత్సవాల' ముగింపు సంధర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛలు సమర్పించి అమరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, భువనగిరిపట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్, భువనగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్ గౌడ్, ఇత్తబోయిన గోపాల్, ఖాజ ఉద్దీన్, అతికం లక్ష్మీనారాయణ, ఇక్బాల్ చౌదరి, కుశంగల రాజు, పాండు, సుధగాని రాజు, తాడెం రాజశేఖర్, కాజాం, ముజీబ్, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, యువ నయకులు నాగారం సూరజ్, అజయ్, శివ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి

నవతెలంగాణ-చండూరు



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ, ఆఫీస్ సూపరింటెండెంట్ మురళిమనోహర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీచట్టాన్ని రక్షించాలని, ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడిగా రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్దఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధిసిబ్బందిని పర్మినెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని అధికారంలోకొచ్చి ఐదునెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని, వెంటనే ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలి పారు. పెరుగుతున్న ధరలకను గుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇచ్చి, ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు జోగులక్ష్మయ్య, మండలనాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్లలింగయ్య ఏపీఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపు డీలర్లతో వ్యవసాయ , పోలీస్ శాఖల సంయుక్త సమావేశం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల రైతు వేదికలో శనివారం చిట్యాల మండలంలోని వివిధ విత్తనాల షాపుల యొక్క డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీరామారావునాయక్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు.ఈఈ వానాకాల సీజన్‌కు కావాల్సిన పత్తి విత్తనాలు, వరి విత్తనాలు సరిపోయినంతగా డీలర్ షాపులలో పెట్టించడం జరుగుతుందన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడమే వ్యవసాయ శాఖ లక్ష్యమని తెలిపారు.డీలర్లు ఎట్టి పరిస్థితుల్లో మంచి బ్రాండ్ ఇమేజ్ ఉన్న నాణ్యమైన విత్తనాలను మాత్రమే తమ షాపులలో నిలువ చేయాలని, నకిలీ విత్తనాలను డీలర్లు కొనడం గాని, రైతులకు అమ్మడం గాని జరిగినట్లయితే చట్ట ప్రకారము (సీడ్ యాక్ట్ 1966) ప్రకారము కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి డీలర్ కూడా రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు విధిగా బిల్లును ఇవ్వాలని సూచించారు.ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మినచో లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండలవ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రతి గ్రామంలో కూడా రైతు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవగాహన సదస్సులలో రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి షాపులలో కూడా విత్తనాల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపి విత్తనాలు నాణ్యమైనవా? లేదా? పరీక్షలు చేస్తున్నామని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారి లింగయ్య, హెడ్ కానిస్టేబుల్ మల్లేష్ మాట్లాడుతూ విత్తనాలు ఎక్కడైనా ప్యాకెట్లలో కాకుండా లూజుగా అమ్మినట్లు తెలిస్తే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు అవుతాయన్నారు.ఈ సమావేశంలో అభ్యుదయ రైతు కన్నబోయిన మహాలింగం ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అడిగిన ప్రశ్నకు మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరి బాబు సమాధానాలను ఇచ్చారు.

రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి



- జన్మదిన వేడుకల్లో పలువురు నాయకుల వేడుకోలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలను శనివారం మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నాయకులు వేడుకున్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని చౌరస్తాలో గల రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం కేక్ కట్ చేశారు.పండ్లు పంపిణీ చేశారు. రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సహాయసహకారాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్, ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, నాయకులు కుక్కలనర్సింహ, కరంటోత్ భిక్షపతినాయక్, సాగర్‌నాయక్, శ్రీను, ముద్దంగుల నర్సింహ,జక్కలి ఐలయ్య, వాంకుడోత్ బుజ్జి, మన్నెనర్సిరెడ్డి, వంగూరి సత్తయ్య, మందుగులబాలకృష్ణ, కోన్‌రెడ్డి నర్సిరెడ్డి,, వీరమల్ల వెంకటేశ్‌గౌడ్, పర్సగోని నర్సింహ, ఉప్పలనాగరాజ్, రాచకొండ రమేష్, భద్రగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 57వ జన్మదిన పురస్కరించుకొని పేదలకు, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్, కౌన్సిలర్ పడిగెల రేణుకా ప్రదీప్,యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరిమధు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్



ముల్తానిషా, మచ్చ నర్సింహ, హిరేకర్ శ్రీనివాస్, సిరికొండ శివకుమార్, గుమ్మడిల్లి రమేష్, జలీల్, గణేష్, కౌసర్, గుత్తి శివుడు, పాషా షానూర్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సెర్ఫ్ సీసీ చెన్నయ్య మృతి

నవతెలంగాణ-పెన్ పహాడ్

రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ)సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్(సీసీ) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐతరాజు చెన్నయ్య(49) గత 21 సంవత్సరాలుగా కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకొని యధాప్రకారంగా పెన్ పహాడ్ నుండి అనంతారం గ్రామంలోని తన స్వగృహానికి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్న క్రమంలో గేదెలు అడ్డం వచ్చి ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయి స్పృహ కోల్పోగా, అదే రహదారిపై వెళ్తున్న గ్రామానికి చెందిన మామిడి శ్రీరాములు, మేకల భద్రయ్య అనే వ్యక్తులు మృతున్ని గమనించి అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అప్పగించి మృతుడి భార్య ప్రవీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చెన్నయ్య మృతి పట్ల సహోద్యోగులు, మహిళా సంఘాల స్త్రీలు, స్నేహితులు, గ్రామస్థులు భావోద్వేగానికి గురై మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి సంతాపం తెలిపారు.

హనుమాన్ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అత్యంత భక్తిశ్రద్ధలతో నేరేడుచర్ల పట్టణంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో కొలువై ఉన్న శ్రీ అంజనేయ స్వామి జయంతి వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా ఆలయ చైర్మెన్ రాచకొండ రామ కోటేశ్వరరావు దంపతులు నిర్వహించారు. భక్తులు ఉదయం 6 గంటలకు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు శివ ప్రసాద్ శర్మ , ఓంకార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూలతో అలంకరించారు. అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన ఆకు పూజ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సుందరకాండ శ్రీనివాస రావు హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశారు. హనుమాన్ భక్తులకు వెంపటి వెంకన్న కరుణ దంపతులు కుమారుడు సంతోష్ మహా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేసిన సుందరకాండ శ్రీనివాసరావు దంప తులను ప్రసాదం అందించిన వెంపటి సంతోష్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు శాలువాల తో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో పులిజాల రమణ రావు, రాచకొండ శేఖర్, వీరమల్ల సత్యనారాయణ, ఆకారపు వెంకటేశ్వర్లు, ఆకారపు సత్యనారాయణ, కొనతం ఆదిరెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు పద్మనాభాచారి అభిషేకములు, సహస్ర అష్టోత్రం, నాగవల్లిదళార్చన, నీరాజనం వటి కార్యక్రమాలు గావించారు.

అమరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆమరల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రమని, జయహో తెలంగాణ జయ జయహో తెలంగాణ. వీరుల కన్న తెలంగాణ ఉద్యమాల తెలంగాణ. విద్యార్థుల బలిధనలతో ఉప్పొంగి నా కెరటాలతో సాధించుకున్న తెలంగాణ అని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులు షేక్ జానీ మియా శనివారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. పారె సెలయేరుల నా తెలంగాణ. ఉప్పొంగే జల పాతాళత్తో పారె సెల ఎరులతో పడి పంటల తెలంగాణ రూపు దిద్దుకుంటున్నారు. అన్న పూర్ణ నా తెలంగాణ కవుల కన్న నా తెలంగాణని, తెలుగు భాష ఖ్యాతిని చాటి చెప్పిన తెలంగాణ ఎందరో అమర వీరులను కన్నద ని పేర్కొన్నారు. తెలంగాణ. గంగ జామున తెహజీబ్ లా హిందూ ముస్లిం లను కలుపుకుని కడుపులో దాచుకున్న నా తెలంగాణ విముక్తి పొందిన రోజుని, తెలంగాణ పండుగ రోజు స్వచ్ఛమైన తెలంగాణ స్వతంత్రం సాధించిన రోజని కొనియాడారు . జయహో తెలంగాణ జయ జయహో తెలంగాణా.. తెలంగాణ విముక్తి రోజు తెలుగు జాతి ఎల్లలు దాటగా మన ఖ్యాతిని గర్వించగా మన ఖ్యాతి దశ దిశలకు విస్తరించిందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- విద్యుద్దీపాలతో అలకరించిన కలెక్టరేట్, భువనగిరి ఖిల్లా
- ఉదయం 9 గంటలకు జెండావిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతు కే. జెండగే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం కలెక్టర్ సందేశం ఉంటుంది. అంతకుముందు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు కలెక్టర్ భువనగిరి పట్టణంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు.లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలను విద్యుద్ దీపాలతో అలంకరించారు. గతేడాది మాదిరిగా కాకుండా ఈ సారి ఒక్క రోజులోనే ఆవిర్భావ వేడుకలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు. ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు, మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయితీ కార్యదర్శి జెండా ఆవిష్కరిస్తారు.వేడుకలకు ఏర్పాట్లు పూర్తి.కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించడం కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీస్ పరేడ్ మైదానం సిద్ధం చేశారు. వేడుకలకు వచ్చే అధికారులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా టెంట్లు, కుర్చీలు వేశారు. అమరవీరులస్తూపం, భువనగిరి ఖిల్లాకు, జిల్లా కలెక్టరేట్‌తో తదితర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

- నాలుగు టాస్క్‌ఫోర్స్ బృందాలు
- విత్తన కొనుగోలు రైతులకు బిల్లులు తప్పనిసరి

నవతెలంగాణ-భువనగిరి

రాబోయే వానాకాలం సీజన్ సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలి.నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠినచర్యలు తీసుకోనున్నారు.విత్తనాలు అమ్మే డీలర్లు తప్పనిసరిగా రైతులు కొనుగోలు చేసినప్పుడు సంబంధించిన ధర బిల్లులు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ అమ్మకూడదు లేబుల్ లేకుండా ఉంటే చర్యలు తీసుకుంటారు.

నాలుగు టాస్క్‌ఫోర్స్ బృందాలు

అనుమతి లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు మార్కెట్లలోనికి రాకుండా నివారించేందుకు నాలుగు మండలాలకు ఒకటి చొప్పున 4 టాస్క్‌ఫోర్స్ బృందాలను జిల్లాలో ఏర్పాటు చేశారు. ప్రతి టీములో ఒక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇద్దరు అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఇద్దరు పోలీసు అధికారులు ఉంటారని, ఎరువులు, విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తారని, లైసెన్సు లేకుండా విత్తనాలు అమ్మినా, మధ్య దళారులు విత్తనాలు అమ్మినా కఠిన చర్యలను అధికారులు తీసుకోనున్నారు.హెచ్.టి.కాటన్ (కలుపు మందును తట్టుకునే ఒక రకం) విత్తనాలకు మన దేశంలో అనుమతి లేదని, అమ్మితే పీడీయాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటారు, లూజ్‌విత్తనాలు, ఎక్స్పైరీ దాటిన విత్తనాలు అమ్మినా చర్యలు తప్పవు. బిల్లులు తప్పనిసరి. డీలర్లు తమ షాపులలో రిజిష్టర్లు, బిల్స్ సరిగా నిర్వహించాలి రైతులకు ఇబ్బందులు కలకుండా విత్తనాలు,ఎరువులు అమ్మాలని ఈపాస్ మిషన్ ద్వారానే హమాకాల్ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది, నాణ్యతా పరీక్షల కోసం విత్తన షాంపుల్స్ హైదరాబాదు రాజేంద్రనగర్ విత్తన పరీక్షాకేంద్రానికి పంపాలని సూచించారు.



టాస్క్‌ఫోర్స్ బృందంలో పోలీసులు

విత్తనాలు అక్రమంగా స్టోర్ చేసినా, రవాణా చేసినా, లూజుగా అమ్మినా జరిమానాతో పాటు శిక్షకు గురికావాల్సి వస్తుంది. ప్రతి ఏడాది రాచకొండ పరిధిలో రైతులను మోసం చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ ద్వారా శిక్షించడం జరుగుతుంది. నకిలీవిత్తనాలపై వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పోలీస్ శాఖ నిఘా పెట్టడం జరిగింది. సీడ్ సరిగా లేక రైతులకు పంట దిగుబడి సరిగా రాకపోతే పంట పరిశీలించి అమ్మిన వారిపై చర్యలు కూడా తీసుకుంటారు.

విత్తన చట్టం ప్రకారం చర్యలు

అక్రమ చర్యలకు పాల్పడితే విత్తన చట్టం 1966 ప్రకారం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది.అవసరమైతే వారిపై పిడి ఆక్ట్ ప్రయోగించనున్నారు.విత్తన ఎరువుల గోదాములను డీలర్ షాపులను నిరంతరం తనిఖీ చేస్తారు సీటు లైసెన్సులు పరిశీలించి నేమ్ బోర్డు స్టాక్‌బోర్డు ధర జాబితా బిల్లులు డెలివరీ ఛానళ్లు ఇన్ వాయిస్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తారు బుక్ బ్యాలెన్స్ తో స్టాక్ పరిశీలించనున్నారు. తనిఖీ సమయంలో గడువు ముగిసిన విత్తన స్టాక్ ఏమైనా ఉందా అని పరిశీలిస్తారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువధర విక్రయించడం లాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలను నియంత్రించడానికి నిరంతరం నిఘా పెడతారు. విత్తనాలు ఎరువులు ఫర్టిలైజర్స్ అమ్మే షాపులో యాజమాన్య నిర్వాహకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు పాటించే విధంగా వారిని సన్నద్ధం చేశారు.

కార్మికులకు అండ సీఐటీయూ జెండా



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కార్మికులకు అండ సీఐటీయూ జెండా అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా అన్నారు.సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం శనివారం దండు మల్కాపురం గ్రామంలో ఆందోల్ మాతా ట్రాక్టర్ అసోసియేషన్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడేజెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోటారు కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. మోటారు వాహనాలు కొనుగోలు చేసే సమయంలో టాక్స్‌లు కట్టుకొని రోడ్డుపై నడిచే అటువంటి పరిస్థితిలో రూ.వేలకు వేలు టాక్స్ కట్టిన మళ్లీ రోడ్డు మీద నడుస్తున్న పరిస్థితిలో టోల్గేట్ రూపంలో దారి దోపిడీ చేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వానికి టాక్స్ కట్టిన సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికులు టోల్గేట్ పన్నులు కట్టలేక నడ్డి విరిగే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.మోటారుకు సంబంధించిన ఏ పార్ట్స్ కొన్నా జీఎస్టీ ప్రభుత్వానికి కడుతున్నా గానీ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులపై సవతి తల్లి ప్రేమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు.చెప్పారు.ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,2019 చట్టం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు,సీఐటీయూ అధ్యక్షులు సుంకరి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బలవంత్‌రెడ్డి,ఉపాధ్యక్షులు ఆనంగళ్ళ సూరి, సభ్యులు ఆనందమహేష్, దోనూరు శ్రీనురెడ్డి,ఫక్కీరు శ్రీనురెడ్డి, సిల్వేరు అచ్చయ్య ఆనంగళ్ళ సంజీవ, బోయిని లింగస్వామి, మీసాల నర్సింహ, మంత్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి మైహోమ్ సిమెంట్స్ చేయూత



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లిలో నూతనముగా నిర్మాణం చేపట్టిన రామాలయం నిర్మాణానికి మైహోసిమెంట్స్ పరిశ్రమ తరఫున శనివారం ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్భంగా పరిశ్రమ ప్రెసిడెంట్ వర్క్స్ యూనిట్ హెడ్ యస్ శ్రీనివాసరావు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద గత రెండు సంవత్సరాలలో సుమారు 60 లక్షలు సంస్థ ఖర్చు చేసినదన్నారు. పరిసర గ్రామాల అభివృద్ధి కోసం సంస్థ ఎప్పుడు ముందు వుంటుంది అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ చైర్మన్ ఏడుకొండలు కమిటీ సభ్యులు, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, ఏజియం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జూన్ 02. 2024 | www.navatelangana.com

గుప్త నిధుల కోసం తవ్వకాలు !

నవతెలంగాణ-పెన్‌పహాడ్



గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగిన ఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఆంజనేయ జయంతి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ దేవాలయాన్ని శుభ్రం చేసేందుకు శనివారం ఉదయం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లగా దేవాలయంలోని స్వామి విగ్రహం వెనుక గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఫీట్ల లోతు తవ్వకాలు జరిపారని, గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయా లేక దేనికి తవ్వకాలు జరిపారు అనేది తెలియడం లేదని గ్రామస్థులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని గోవిందపురంలో అవి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాన్ని ఎస్సై ముత్తయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ వారిని అయన అభినందించారు ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లాఅధ్యక్షుడు కోల నాగేశ్వరరావు కోలపాటి వెంకటేశ్వరరావు చిట్యాల రామనాథరెడ్డి సిద్దం శెట్టి శ్రీనివాసరావు గుర్రం వీరబాబు బండారు శ్రీనివాస్ గిని రెడ్డి వెంకట్ రెడ్డి గుర్రం వెంకటరెడ్డి దేవర రవీందర్ రెడ్డి పోతుల జ్ఞానయ్య బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలోనీ లింగమంతుల స్వామి గుట్టపై ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, ముంద్ర రామారావు, ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ అలసగాని శరబేశ్వరావు, నేలమల్లి నారాయణ, ముంద్ర రమేష్ ,ముంద్ర శ్రీనివాసరావు,ముంద్ర గోపి, నల్లపాటి ఆదినారాయణ, నల్లపాటి నరసింహారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

- డాటా ఎంట్రీపై సైతం అధికారులు దృష్టి సారించాలి
- 4 హాళ్లలో 96 టేబుళ్ల ఏర్పాటు
- ఉదయం 6 గంటలకు సిబ్బంది లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలి
- ఉదయం 8 గంటలకు విధి గా ఓట్ల లెక్కింపు ప్రారంభం
- రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏఆర్ఓలకు ఓట్ల లెక్కింపు పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదటి రౌండు చాలా ముఖ్యమని, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్‌ల సీల్ తీయడం, అలాగే అవసరమైన మెటీరియల్ అన్నిటిని ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రక్రియను ఏజెంట్లకు, అభ్యర్థులకు చూపించి వారి ఎదురుగానే నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, ఏజెంట్లు ఎలాంటి ఇంకు పెన్నులు, వాటర్ బాటిళ్లు, సెల్ ఫోన్ వంటివి తీసుకురావడానికి వీలులేదని అన్నారు. డేటా ఎంట్రీ పై సైతం అధికారులు దృష్టి సారించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా దుప్పలపల్లి గోదాంలో 4 హాళ్లలో ఓట్ల లెక్కింపును చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకుగాను 96 టేబుల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోహాల్లో 24 టేబుల్ లు ఉంటాయని తెలిపారు. ఉదయం 6 గంటలకు ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరూ లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలని,ఉదయం 8 గంటలకు కచ్చితంగా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి హాల్ కు అదనపు కలెక్టర్ ,ఒక ఏఆర్ఓ ఇన్‌చార్జిగా ఉంటారని, అంతేకాక ఆర్డీవో స్థాయి అధికారులు ఇద్దరు ఉంటారని ,12 టేబుల్ లకు ఒక ఆర్డిఓ చొప్పున ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి 3 వ తేదీ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మొదటి రౌండు షిఫ్ట్ డ్యూటీలో ఉన్నవారు రెండవ స్విఫ్ట్ ఉద్యోగులు వచ్చిన తర్వాతే బయటకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టాబులేషన్,ఓట్ల లెక్కింపు, రిపోర్టులు,మొదటి రౌండు కౌంటింగ్ అంశాలపై మాట్లాడారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి తేడా రాకుండా చూసుకోవాలని అన్నారు. మూడు రౌండ్ల వరకు పూర్తిస్థాయిలో బండిల్స్ లెక్కించడం జరుగుతుందని, నాలుగవ రౌండ్ సైతం ఉంటుందని అంచనా వేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ అన్నింటిని కలుపుకొని బ్యాలెట్ పేపర్ లెక్కించవలసి ఉంటుందని, చెల్లుబాటు ఓట్లు , చెల్లుబాటు కానీ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును సులభంగా తీసుకోవద్దని, ఉద్యోగులకు వారికి కేటాయించిన విధులను నూటికి నూరు శాతం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్ జె.శ్రీనివాస్‌తో పాటు, అన్ని 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెన్నెల కుప్పలు కవితా సంపుటి అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన ప్రముఖ నవలా రచయిత బెల్లంకొండ శ్రీరామ్ రాసిన వెన్నెల కుప్పలు కవితా సంపుటిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డికి శనివారం అందచేశారు. బెల్లంకొండ శ్రీరామ్ తల్లి సోమమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న నాగార్జునరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విచ్చేసిన సందర్భంగా కవితా సంపుటిని అందచేశారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో, నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీరామ్ పదవ తరగతి వరకు చదివిన శ్రీరామ్ చిన్నతనం నుంచే కవితలు, నవలలు రాసే స్థితికి ఎదిగాడని, వారు రాసినా పుస్తకాలు, వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన సాహిత్యంతో కూడు కోని ఉంటుందన్నారు. సమాజంలో ఉన్న అనేక రుగ్మతలు, చెడు భావాలపైనే అయన కలంతో స్వయంగా రాసిన పుస్తకాలు పాఠకులను మనస్సుకు హత్తుకునే విధంగా కృషి చేశారన్నారు. ఇప్పటికే ఆయన రాసిన ఇతర భాషలోకి అనువాదం చేశారని తెలిసి సంతోషించామన్నారు. ప్రజా ప్రతినిధిగా గెలిచి ఎంతో నిజాయితీగా జీవితాన్ని గడిపారని నాగార్జునరెడ్డి తెలిపారు. గ్రామంలో స్వంత ఇల్లు కూడ సరిగ్గా లేని శ్రీరామ్ కు పక్క భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, కళాకారుల, రచయితలకు ఇచ్చే గౌరవ వేతనం ఇవ్వాలని మల్లు నాగార్జున రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు ఎన్నికల నిబంధనలకు లోబడి చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో చేపట్టే ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందించాలని స్టేజి, శమియనాలు, గ్యాలరీలు ముఖ్యంగా నిరంతర విద్యుత్ పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామ, మండల అలాగే జిల్లా స్థాయిలో ఆవిర్భావ వేడుకలు ఎన్నికల సంఘం లోబడి చేపట్టాలని సూచించారు. అదేవిదంగా ఐడిఓసి లో గల కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు సిబ్బంది ఉదయం 8.30 వరకు చేరుకోవాలని సూచించారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా కోశాధికారి కార్యాలయం, డిపిఆర్ఓ కార్యాలయం, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్‌ని వాడొద్దని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని సూచించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, వసతి గృహాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ బాటిల్స్, సంచులు, అలాగే ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో కూడా వినియోగంలో రాకూడదని సూచించారు. అదేవిదంగా ప్లాస్టిక్ నివారణకు ఆయా శాఖల అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయా శాఖల అధికారులు కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వినియోగంలోకి రాకుండా పర్యవేక్షణ చేయాలని ప్రతి కార్యాలయంలో ఆచరిద్దాం..ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయడానికి ప్రయత్నించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీనివాస్ రావు, డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి డబ్ల్యు ఓ వెంకటరమణ, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖను సమీక్షించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి ఖాళీ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.శనివారం సుందరయ్య భవన్‌లో కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు లేబర్‌కార్డుల కోసం మ్యారేజ్ గిఫ్ట్ ప్రసూతి సహాయం, సాధారణ ప్రమాదవశాత్తు మరణాలకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి పరిష్కరించడానికి లేబర్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.గతంలో మంత్రి హామీ ఇచ్చిన విధంగా భవననిర్మాణ కార్మికులకు మోటారుసైకిళ్లు ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు రూపాయలు, వివాహ,ప్రసూతి కానుక లక్ష రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.ఇళ్లు లేని నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంలో కార్పెంటర్ పనులను కాంట్రాక్టర్లకు కాకుండా నేరుగా కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ అధ్యక్షులు సరివోజు సైదాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దాసోజు ప్రభుచారి,నాయకులు కావలపల్లి సురేష్, బైరోజు ఆంజనేయులు, మొపూరివెంకటాచారి, కంచర్ల మదనాచారి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



ప్రిలిమినరీ పరీక్షకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

- 47 పరీక్షా కేంద్రాలు 16899 మంది అభ్యర్థులు
- ఉదయం 10 గంటల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని
- జూన్ ఒకటి నుండే అందుబాటులోకి హాల్‌టికెట్లు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఈనెల 9 న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర ఆదేశించారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ విషయమై శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కో- ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, ఇందుకుగాను నల్గొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా నుండి 16899 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నట్లు ఆయన వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షాకేంద్రాల్లో ఏర్పాట్ల విషయమై ఇదివరకే సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్ధారించుకున్నట్లు వెల్లడించారు. పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లుగా సంబంధిత కళాశాలల, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లను నియమించామని, పరీక్ష నిర్వహించే అన్ని కేంద్రాలకు కలిపి తొమ్మిది రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రెవెన్యూ శాఖ ద్వారా పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని, అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రంలో 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఆర్డీవో, తహసిల్దారులు పరీక్ష కేంద్రాలను తనిఖీచేయాలని, పోలీస్‌ల ద్వారా అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, 47 పరీక్ష కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే తనిఖీకి మహిళా పోలీసులను సైతం నియమించాలని తెలిపారు. పరీక్షాకేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని, పరీక్షాకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుందని తెలిపారు.అనుమతించిన వారు తప్ప పరీక్షాకేంద్రాలలో ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదని, ప్రతిరూటుకి తప్పనిసరిగా భద్రత ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అవసరమైనన్ని బస్సులను నడపాలని, అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ పెంచాలని చెప్పారు. ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఆరోజు పరీక్ష కేంద్రాలలో విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను, గ్రూప్ వన్ పరీక్షల కోసం కేటాయించిన సిబ్బంది అందరూ సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అభ్యర్థులు హాల్ టికెట్లను జూన్ 1 మధ్యాహ్నం రెండు గంటల నుండి www.tspsc.gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. హాల్ టికెట్లు పై సూచనలు అన్నిటిని ప్రతి అభ్యర్థి తప్పకుండా చదువుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములునాయక్, ఆర్డీఓ రవి, డీఎస్పీ శివరాంరెడ్డి, డీఈఓ భిక్షపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతిగా నేరడ ముద్దుబిడ్డ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య డాక్టర్ పిల్లలమర్రి రాములు ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రమోద సాహితి తరపున అభినందనలు తెలిపారు.గ్రామీణ ప్రాంతమైన నేరడలో నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి, ఆ తర్వాత ఇంటర్, డిగ్రీ,పీజీ డిగ్రీలను ప్రభుత్వ కళాశాలలలో పూర్తి చేసి సెంట్రల్ యూనివర్సిటీలో లెక్చరర్ గా నియామకం చేయబడి ఈ స్థాయికి ఎదగడమే కాక అనేక సాహిత్య కార్యక్రమాలలో విశిష్ట సేవలందిస్తూ కవిగా, రచయితగా చిట్యాల ముద్దుబిడ్డ ఆచార్య పిల్లలమర్రి రాములు కీర్తిని సాధించారు.అభినందనలు తెలిపిన వారిలో చిట్యాల ప్రమోద సాహితి వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సాహితి సమన్వయకర్త ఎల్లోజు బ్రహ్మచారి, ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ చారిత్రక గ్రామ నామాల పరిశోధకులు డాక్టర్ మండల స్వామి, ప్రముఖ కవి, రచయిత సాహితి విశ్లేషకులు పెరుమాళ్ళ ఆనంద్, ప్రముఖకవి రావిరాల బుచ్చయ్య,ప్రముఖ కథా రచయిత కార్టూనిస్ట్ పాటి మోహన్‌రెడ్డి, కవి రచయిత మిర్యాల ప్రకాశ్, కాసుల ఆంజనేయులు, కందిమల్ల కృష్ణారెడ్డి, సోమిరెడ్డి శంకర్‌రెడ్డి, కంచిరవికుమార్, దాసరి శ్రీరాములు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ ఉన్నారు.

గవర్నర్‌ను కలిసిన వేముల వీరేశం



నకిరేకల్:నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన జన్మదినోత్సవ సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి రాజభవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశంకు గవర్నర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని హైదరాబాదులోని నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా వారు వీరేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR JUDGE
NAGARKURNOOL DISTRICT
AT:: KALWAKURTHY
O.S. No. 8 of 2024

Between::-
Kundella - Anjaiah S/o. Ramulu, Aged about 56 years, Occ:: Agrl., R/o. H.No. 2-130, Kotra Village, Veldanda - Mandal, Nagarkurnool - District.
...Plaintiff

AND

1. Kundella - Radhika W/o. Late. Naveen Kumar, Aged about 27 years, Occ:: House-wife,R/o.H.No.12-40, Kalyan Nagar, Kalwakurthy,Nagarkurnool District.
2. All Concern

....Defendants

To,
ALL - CONCERN
Please take notice/summons, that the above named plaintiffs have filed above Suit for Cancellation of Regd. Gift Deed bearing No. 1989 of 2021 on the file of Tahsildhar & Joint Sub registrar Veldonda consequently Perpetual Injunction. in respect of immovable suit Schedule properties and the suit is stand posted to **04th June-2024** for your appearance at 10:30 A.M you are required to appear on the above date in the above said court either in person or through an advocate, otherwise the said case will be decided exparte in your absence.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of the land admeasuring Ac. 04.04gts. in Kotra Village, Veldanda Manda, Nagarkurnool District having Pattadhar Pass Book-cum-title deed No. TO3200140489 and bounded by::-

S.No.	Survey No.	Extent Transferred (Ac.Gts)	NORTH	SOUTH	EAST	WEST
1	233/1a	123.00	Agrl. Land belongs to K. Venkataiah	Agrl. Land belongs to K. Anjaiah	Agrl. Land belongs to Ahmed	Agrl. Land belongs to Ahmed
2	233e/1	1.1400	Agrl. Land belongs to Raja Rao and	Agrl. Land belongs to Rama Devi & Ors	Donka-Road	Agrl. Land belongs to K. Venkataiah
3	249u	0.1000	Agrl. Land belongs to Raja Rao and Others	Agrl. Land belongs to Rama Devi & Ors	Donka-Road	Agrl. Land belongs to K. Venkataiah
4	233/a	0.1000	Agrl. Land belongs to K. Venkataiah	Agrl. Land belongs to K. Anjaiah	Agrl. Land belongs to Ahmed	Agrl. Land belongs to Ahmed
5	249ru2	0.2700	Agrl. Land belongs to Rajarao and others	Agrl. Land belongs to Rama Devi & Ors	Donka-Road	Agrl. Land belongs to K. Venkataiah

(BY ORDER OF THE COURT)
M/s. SAPA NARESH & Baskula - Athik,
Bathuka Mallesh Yadhav
Advocates & Associates,
Having Office at H. No. Plot No.21, H.No.8-67, Matripuram Colony, Road No.7, Kharmanghatt, Hyderabad- N/o. H.No.3-32,Charikonda Village, Kadthal Mandal, R.R. District 9640979696, 9010445491

గమనిక

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియచేయునది ఏమనగా

నా క్లయింట్స్ (1) శ్రీ నలమారు శశిధర్ తండ్రి కీ.శే. రాఘవ రెడ్డి, వయసు 52 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం మరయు (2) నలమారు గోపీధర్ తండ్రి కీ.శే. రాఘవ రెడ్డి , వయసు 50 సంవత్సరాలు, వృత్తి న్యాయ వాది, ఇరువురి చిరునామ ప్లాట్ నెంబర్ 54 & 55, విజ్ఞాన పురి కాలనీ, కూకట్ పల్లి, హైదరాబాద్-500072, ఈదిగువన వివరించబడిన, హుజూర్ నగర్ రెవెన్యూ డివిజన్ మరియు హుజూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ పరిధి లోగల శ్రీమతి పడాల శ్రీలత భర్త దేవ రాజు వయసు 51 సంవత్సరాలు, వృత్తి గృహిణి, నివాస గ్రామం మరియు మండలం ఇం.నెం. 7-1470, బంగారు గడ్డ, మిర్యాల గూడ, జిల్లా నల్గొండ గారికి సంబంధించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని కొనుగోలు చేయగోరుతున్నారు.

షెడ్యూల్ స్థిరాస్తి హద్దులు :-

నల్లగొండ జిల్లా, హుజూర్ నగర్ పట్టణం మరియు మండలం హుజూర్ నగర్ రెవెన్యూ డివిజన్ మరియు హుజూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ పరిధిలో గల వార్డ్ నెం.3, బ్లాక్ నెం.1, సర్వే నంబర్ 203/అ, ప్లాట్ నెంబర్ 48, 166 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యొక్క హద్దులు:
ఉత్తరం: గూడూరు లక్ష్మమ్మ భర్త రామారావు గారి ఇల్లు
దక్షిణం: పశ్య కృష్ణారెడి గారు విక్రయించిన ఖాళీ స్థలం
తూర్పు: సునావత్ మంగమ్మ, తీగలపల్లి శ్రీరమా గార్ల ఇండ్లు
పడమర: 18-0 అడుగుల గ్రామ పంచాయతీ బజార్

ఇట్టి స్థిరాస్తి కొనుగోలుకు సంబంధించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల 7రోజులలో ఈ క్రింద పేర్కొన్న చిరునామ లో వ్యక్తిగతంగా లేదా లిఖిత పూర్వకంగా తమ అభ్యంతరాలను తెలియచేయ కోరనైనది. లేనియెడల ఈ స్థిరాస్తి కొనుగోల తరువాత, మీకు జరిగే కష్టనష్టాలకు మరియు న్యాయ పరమైన చిక్కులకు నా క్లయింట్స్ ఎలాంటి బాధ్యత వహించలేరనియూ ఈ సందర్భంగా తెలియచేయనైనది.

ఇట్లు
పల్లి అలెగ్జాండర్ న్యాయవాది
తారక రామ కాంప్లెక్స్,హుజూర్‌నగర్.
ఫోన్: 9490214026.

విశ్వవిద్యాలయ ప్రతిష్ట, పనితీరుకు, సమర్థతకు పరీక్షల నిర్వహణ ఒక సూచిక

- రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల నిర్వహణ క్రమాన్ని రిజిస్టర్ ఆచార్య ఆలువాల రవి సీఓఈ ఉపేందర్‌రెడ్డితో కలిసి శనివారం పర్యవేక్షించారు. జిల్లాలోని దేవరకొండ, మాల్, నాగార్జునసాగర్ , హాలియా పరీక్షాకేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థ ప్రతిష్ట సమర్థత పారదర్శకంగా పరీక్షల నిర్వహణతో ముడిపడి ఉందన్నారు. పారదర్శకంగా నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో తల్లిదండ్రులు, సమాజంలో విద్య పట్ల, వ్యవస్థ పట్ల గౌరవం, విశ్వాసం పెంపొందుతుందన్నారు.పరీక్షాకేంద్రాల నిర్వాహకులకు తగు సూచనలు అందించారు.

IN THE COURT OF THE
HON'BLE ADDL JUNIOR CIVIL
JUDGE AT: BHONGIR
O.S.NO.352 OF 2021
BETWEEN:-
M/s Narne Estates Pvt Ltd
...PLAINTIFF
AND
Yettaboina Parvatamma &others
...DEFENDANTS
Defendant No.4
4.Yettaboina Aielaiah, s/o Rama swamy, r/oRahimkhanguda village and mandal YadadriBhuvanagiri District, Telangana
The above named Plaintiff has filed the suit to Declare the sale deeds as null and void. You are the Defendant No 4 in the above suit. You are hereby directed to appear before the Hon'ble Addl Junior Civil Judge at Bhongir **on 05-06-2024 at 10:30 am** either in person or through an Advocate, failing which the matter will be decided in accordance with Law.
//BY ORDER OF THE COURT//
V.V.L.Sujatha
-Advocate
Ph: 9440412044

ఉద్యోగులు సోదరభవంతో మెలగాలి

- మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఉద్యోగులు సోదరభావం, ఐక్యతతో కలసి పనిచేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వేధింపుల అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకతో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు హక్కులు, చట్టాలు ఎన్నో ఉన్నాయని ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట సోదర భావం, ఐక్యతతో మెలగాలని మహిళలను వివిధ కారణాలతో వేధింపులు, అవమాన పరచడం చేయరాదని సూచించారు. బాధిత మహిళలు పనిచోసే చోట లైంగిక వేధింపులు ఉంటే మహిళ కమిటీలకు పిర్యాదు చేయాలని తద్వారా న్యాయం జరిగేలా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మహిళలను లైంగిక వేధింపులే కాకుండా ఇతర వేధింపులు కూడా పిర్యాదు ద్వారా అందిస్తే పతిష్కరిస్తామని తెలిపారు. అన్ని కార్యాలయాల్లో మహిళలపై జరిగే వేధింపులు వాటి పరిష్కారానికి సంబంధించిన వార్షిక నివేదికలు అందచేయాలని సూచించారు.జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా మెరుగైన సర్వీస్ అందిస్తున్నామని మహిళలు వేధింపులు వలన మనోధైర్యం కోల్పోకుండా హక్కులు, చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిదంగా కుటుంబంలో పిల్లలకు చిన్నప్పటి నుండే నైతిక విలువలు నేర్పాలని ఎక్కడకూడా లింగ భేదం లేకుండా చూడాలని అన్నారు.తదుపరి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 1997లో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన విశాఖ కేసుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా దేశ స్థాయిలో మహిళలపై పనిచేసే చోట లైంగిక వేధింపులపై చట్టాలు రూపొందించి అమలు అవుతున్నాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళ చట్టాలు, హక్కులు ఇతర అంశాలపై జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సత్యనారాయణ పిళ్ళై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జెడ్‌పిసిఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ కిషన్, డీడబ్ల్యుఓ వెంకటరమణ, డిప్యూటీ సిఈఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.



అవతరణ వేడుకలకు ముస్తాబు

- విద్యుత్ దీపాల అలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు
- నేడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న కలెక్టర్ హరి చందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని కార్యాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశానుసారం అధికారులు అవతరణ దినోత్సవానికి కావలసిన అన్ని ఏర్పాట్లను శనివారమే పూర్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి నేడు ఉదయం 8.45 గంటలకు అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

ఎన్నికల డ్యూటీ డబ్బులు ఇవ్వాలి

ఆర్డీఓ కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల విధులు నిర్వహించిన బీఎల్వోలకు డ్యూటీ డబ్బులు ఇవ్వాలని శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిఎల్వోలు మాట్లాడుతూ గత మూడు ఎన్నికల్లో విధులు నిర్వహించిన డ్యూటీలో డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. గత పార్లమెంట్లో ఎన్నికల విధులు నిర్వహించగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు ఇచ్చారని, పెండింగ్లో ఉన్న డ్యూటీ డబ్బులు ఇవ్వాలని పలుమార్లు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బడ్జెట్ లేదని సాకుతో నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే డ్యూటీ డబ్బులు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత, పార్వతి, స్వరాజ్యం, విజయ, తిరుమలేశ్వరి, పద్మ సుల్తాన, రామానుజమ్మ, నాగమణి, రసీదా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని వెంటనే ఉపాధి సిబ్బందిని పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జోగు లక్ష్మయ్య, నాంపల్లి మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, నాయకులు అండేకార్ రమేష్, కడారి అంజయ్య, బుడిగపాక అంజయ్య, సంధ్య, ఈదమ్మ యాదగిరి, రవి, వెంకటయ్య, అరుణ, నాగేష్, ప్రవీణ్, రాందాస్, పల్స సుదర్శన్ పాల్గొన్నారు.

'విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి '

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని తల్లిదండ్రులు ఇతర వర్గాల ప్రజలందరూ కూడా కుల మత భేద తేడా లేకుండా బాధ్యతగా తీసుకొని బడికి పోయే విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంచాలని ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి భవిష్యత్తు డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పిస్తున్నామని తమ పాఠశాలలో చదివినటువంటి ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందిన ప్రభుత్వ కళాశాలలో సహితం సీట్లు సాధించారని మరి కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్నాయని తల్లిదండ్రులందరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వస్కుల సుమలత పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్, నల్ల నరసింహ, సీతారాం ,సైదా నాయక్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల చోరీ నిందితుల అరెస్టు

- రూ. 2.85లక్షల నగదు, టాటా ఇన్ట్రా వాహనం స్వాధీనం
- మిర్యాగూడ డీఎస్పీ రాజశేఖరరాజు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పశువుల దొంగతనానికి పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు తెలిపారు. నిందితుల నుంచి 2 లక్షలా 85 వేల రూపాయల నగదు, టాటా ఇన్ట్రా వీ50 (టీఎస్ -29 టీబీ -3427) వాహానాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇటీవల కాలంలో తిరుమలగిరి సాగర్ మండలంలో తరుచుగా పశువుల దొంగతనాలు జరుగుతున్నాయని, కొన్ని గ్రామాల రైతుల ఫిర్యాదు మేరకు ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు దొంగతనాలకి పాల్పడుతున్న ముఠాను పట్టుకునేందుకు నాగార్జునసాగర్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు.అందులో భాగంగా శనివారం ఉదయం తిరుమలగిరి సాగర్ ఎస్ఐ నారాయణరెడ్డి, సిబ్బంది శ్రీ రాంపల్లి మెయిన్ రోడ్ పై వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టాటా ఇన్ట్రా వీ50 (టీఎస్ -29 టీబీ -3427) వాహనం హాలియా నుండి సాగర్ వెళ్తుండగాద వాహనాన్ని ఆపగా అందులో వ్యక్తులు పోలీసులని చూసి వాహనాన్ని వెనకకు తిప్పుకొని పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు. విచారించగా వీరు చెప్పిన వివరాల ప్రకారం ఎండాకాలంలో రైతులు మేత గురించి వదిలిన పశువులను, కాపలా లేని పశువుల కొట్టాలని, ఊరిలో ఎవరు పట్టించుకొని పశువులను పథకం ప్రకారం సమాచారం సేకరించి రాత్రి సమయంలో టాటా ఏసీ వాహనం లో వచ్చి పశువులని బలవంతంగా అందులో తీసుకెళ్లి కోదాడ, హైదరాబాద్ సంతలకు వాటిని తరలించి అమ్ముతారన్నారు. పశువులను అమ్మిగా వచ్చిన డబ్బును వాటాలు వేసుకొని పంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కేసులో 6గురిని అరెస్టు చేయగా ఆంధ్రాకు చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం, సీతల్ తండా గ్రామానికి చెందిన బానోతు మధు , నల్లగొండ జిల్లా తిరుమలగిరి (ఎస్) మండలం, చింతలపాలెం గ్రామానికి చెందిన ఎల్లంల సీతా రామయ్య, అంతటి బాలయ్య, సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జానకి నగర్ కు చెందిన బానోతు దేవేందర్, సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం, సీతల్ తండా గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణ ప్రసాద్, నల్లగొండ జిల్లా తిరుమలగిరి (ఎస్) మండలం, కొంపల్లి గ్రామానికి చెందిన యనమల్ల సిద్దు అరెస్టు చేసి రిమాండ్కి తరలించామన్నారు. వీరిని తిరిగి కస్టడిలోకి తీసుకుని విచారించి మరింత లోతుగా దర్యాప్తు చేస్తామన్నారు. తిరుమలగి సాగర్ ప్రాంతానికి చెందిన సీత రామయ్య మరియు బాలయ్య లకు చిలుకూరు మండలంకి చెందిన బానోతు మధు, గుగులోతు కృష్ణ ప్రసాద్, బానోతు దేవేందర్ లకి పశువుల వ్యాపారంలో పరిచయం ఏర్పడి వ్యసనలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని తిరుమలగి సాగర్ ప్రాంతానికి నాగార్జునపేటతండా, చింతలపాలెం, తెట్టకుంటా, కొంపల్లి మరియు సాపవత్ తండా గ్రామాలలో పలు దొంగతనాలకి పాల్పడ్డారన్నారు. కేసును మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో నాగార్జునసాగర్ సీఐ బీసన్న, ఎస్ఐ నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గురునాథం, కానిస్టేబుల్ లు నాగేశ్, నాగరాజు, హేమంత్, ప్రశాంత్ హెం గార్డ్ అంజీ, శ్రీను, నర్సి రెడ్డి, శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ చందనా దీప్తి అభినందిచారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలోని ఆదర్శ విద్యానిలయం 2003-04 విద్యాసంవత్సరం బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు శనివారం పట్టణంలోని సాయి కృప ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుకున్నటువంటి తన 20 సంవత్సరాల పాత జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకొని పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వనం బిక్షపతి, కరస్పాండెంట్ వినోద, ఉపాధ్యాయులు పెద్దన్న, సోమన్న, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్ ,యాదగిరిరెడ్డి, సీతారాం, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-శాలిగౌరారం

హనుమాన్ జయంతి వేడుకలు శాలిగౌరారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త జనయువకులు ర్యాలీ నిర్వహించారు. పావురాలగూడెంలో గోదల వెంకటరెడ్డి, గోదల సురేష్‌రెడ్డి, గుజలాల్ శేఖర్‌బాబు, మద్ది సత్యనారాయణరెడ్డి, తండ సురేష్‌లు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జమ్ము రమేష్, పూజారులు రామడగు వెంకట్రామశర్మ, శేషం జగన్ మొహనాచార్యులు, మద్ది వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి : కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో శనివారము హనుమాన్ జయంతి ఉత్సాహాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ గుండ్లపల్లి నర్సింహారావు నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ పాల్గొని హనుమాన్ చాలీసా ప్రతులను పెద్దఎత్తున పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో భీరోలు ఉపేందర్‌రెడ్డి, కర్నాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, నాథంఅలి,సైదిరెడ్డి, నాగయ్య, సైదులు, అంజి, సూరి, సతీష్, మహేష్, నక్షత్, సైదులు, యాదగిరి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదినం సందర్భం గా తొండ్లాయి యువ నాయకుడు బింగి మహేష్ , వీరన్న యువసేన అధ్యక్షులు లిమాదాసు నరసింహ , బింగి శంకర్ శనివారం రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బింగి కొండయ్య , జక్క మురళీ బెల్లి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

నేడు సూపర్వైజర్లు.. సహాయకులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై ఈనెల 2 న ఉదయం 9:30 గంటలకు నోడల్ అధికారులకు, 11:30 గంటలకు ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, సహాయకులకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్లమెంట్ ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు పార్లమెంటు ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, అందువల్ల నోడల్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా వారికి కేటాయించిన సమయంలో శిక్షణకు హాజరుకావాలని, ఈ కార్యక్రమాలకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన హాజరుకానున్నట్లు వెల్లడించారు.

మొగిలి భిక్షమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన మొగిలి భిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు భిక్షమయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తక్షణ అవసరాల నిమిత్తం రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదగోని కొండయ్య, ఆదిరాల దుర్గారావు, మాజీ ఎంపీటీసీ మిర్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టార్చిలైట్‌తో లారీ ఆపి.. తాళ్లతో కట్టేసి దోపిడీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏపి లింగం గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై ఇద్దరు మహిళలు టార్చిలైట్ వేసి ఆపి ఇద్దరు పురుషులు లారీ డ్రైవర్ పై దాడి చేసి తాళ్లతో కట్టేసి లారీలో ఉన్న రూ.22 వేలు అపహరణ చేసిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది స్థానిక ఎస్సై న్రాఅంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.కనగల్ మండలంబచ్చన్న గూడెం గ్రామం నికి చెందిన జడ్డిగల ఎల్లేశ్ శుక్రవారం ఏపీ ఆర్ జెడ్ వైటి ఎన్ 9856 గల లారీలో మామిడి మొద్దులు లాడ్ చేసుకొని ఖమ్మం జిల్లాం కల్లూరు నుంచి బయలుదేరి హైదరాబాద్‌లో చాలాపూరు' 'అన్ లోడ్ చేయడానికి వెళ్తుంటే.. మార్గ మధ్యంలో తెల్లవారుజామున ఏపీ లింగోటం గ్రామ శివారులో డివెడర్ కటింగ్ వద్దకు రాగా ఇద్దరు ఆడవాళ్లురోడ్డు పై నుంచి టార్చిలైట్ వేసి సిగ్నల్స్ ఇవ్వగా లారీ డ్రైవర్ లారీ ఆపికిందికి దిగి వారితో పక్కకు వెళ్లి మాట్లాడుతుండగాఅదే సమయంలో ఇద్దరు మగ వ్యక్తులు వెనుక నుంచి వచ్చిరెండు కాళ్లు పట్టి వెనక్కు గుంజి కింద పడవేయగాఆడవాళ్లు అక్కడే నుంచి పారిపోయారు. మగవాళ్లలఒకరు వెర్తులతో నా గొంతుకు గట్టిగా బిగించి, చేతులు కూడా ప్లాస్టిక్ వైరుతో చేతులు కట్టి తర్వాత మెడకు బిగించిననేరుతో రెండు కాళ్లు కట్టి మీద కూర్చుని డబ్బులు ఎక్కడ పెట్టావని ముకపై చేతితో దాడి చేసి. మొబైల్ ధ్వంసం చేశారని పేర్కొన్నారు.- వారిలో ఒకరు లారీలో సోదా చేసి అందులోటూల్ బాక్సులో ఉన్న రూ. 22వేలు తీసుకున్నారు. తర్వాతలారీ డ్రైవర్ ను కొంత దూరం మోసుకెళ్లి ఒక చిన్న కాలువ, వద్ద పడేశారు.కట్లు విప్పుకుంటే నీ సంగతి చూస్తామని బెదిరించారనీ చెప్పారు. అనంతరం డ్రైవర్ తననోటితో కొరికి కట్లు విప్పుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించినట్టు చెప్పారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.